జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com  www.jatheeyavaartha.com



శుక్రవారం | 21-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 517 పేజీలు: 4 వెల : రూ.7




## దొంగలకు దేహశుద్ధి

* నగదు కొట్టేసి పారిపోతుండగా పట్టుకున్న స్థానికులు
* స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగింత

**పలాస, నవంబరు 20(వార్త):** కాశీబుగ్గ బస్టాండ్‌లో గురువారం మధ్యాహ్నం ప్రయాణికునిపై ఇద్దరు దొంగలు దాడి చేసి నగదు కొట్టేసి పారిపోయారు. ప్రయాణికుడు కేకలు వేయడంతో స్థానికులు ఆ ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారిని స్తంభానికి కట్టి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందజేశారు. కాశీబుగ్గ పోలీసులు వచ్చి వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు.



## ఎర్రన్నపేటలో కత్తితో దాడి

* గ్రామంలో ఉద్రిక్తత
* మోహరించిన పోలీసులు

**జలుమూరు, నవంబర్ 20(వార్త):** జలుమూరు మండలం ఎర్రన్నపేట గ్రామంలో భూవివాదం చివరికి కత్తులతో దాడులు చేసుకునే వరకూ దారితీసింది. వివరాల్లోకి వెళితే.. గురువారం ఉదయం ఎర్రన్నపేట గ్రామంలో పొలం పనులు చేస్తున్న బలగ నాగభూషణం (35)పై ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి భూమి విషయంపై వాగ్వాదానికి దిగాడు. ఇది తారాస్థాయికి చేరి నాగభూషణంపై ఆ వ్యక్తి కత్తితో దాడి చేశాడు. నాగభూషణం తీవ్రంగా గాయపడటంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. భూ వివాదం వెనుక ఉన్న అసలు కారణాలపై విచారణ చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొనగా, మరిన్ని అనర్థాలు జరగకుండా పోలీసులు అదనపు బలగాలను మోహరించారు.



## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**సంతబొమ్మాళి, నవంబరు20(వార్త):** నౌపడ గ్రామం కచ్చిరుపారంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం గురువారం లభ్యమైంది. ముఖం మొత్తం దెబ్బలు తగిలి పోల్చలేని విధంగా ఉంది. విషయం తెలిసిన వెంటనే నౌపడ ఎస్సై నారాయణస్వామి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేహంపై గాయాలు చూస్తుంటే ఆమెను ఎవరో హత్య చేసి ఉంటారని పలువురు అనుమానిస్తున్నారు.

* ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేసి.. విధులకు గైర్హాజరు * వారికి కొందరు విభాగాధిపతుల అండదండలు * వీరు వార్డుల్లో సేవలు అందించకపోవడంతో ఎంబీబీఎస్, పీజీ విద్యార్థులకు అదనపు భారం * రిమ్స్‌లో, వైద్య బృందం సామాజిక మాధ్యమాల్లో ఇదే అంశంపై చర్చ




# ఎఫ్ఎంజీఈ హౌస్ సర్జన్లు.. విధులకు డుమ్మా!



**శ్రీకాకుళం, నవంబరు 20 (వార్త):** విదేశాల్లో మెడిసిన్ చదివి శ్రీకాకుళం సర్వజనీన ఆసుపత్రి (రిమ్స్)లో ఇంటర్న్‌షిప్ చేసేందుకు వచ్చిన హౌస్ సర్జన్లు విధులను ఎగ్గొడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మూడు నెలల కిందట కొందరు రిమ్స్‌కు వచ్చారు. వారు రిమ్స్‌లో పూర్తిస్థాయిలో రోగులకు సేవలు అందించాల్సివుంది. అయితే వీరిలో కొందరు మాత్రం ఫేస్ రికగ్నిషన్ సిస్టంలో అటెండెన్స్ వేసి తర్వాత బయట పనులు చక్కబెట్టుకుంటున్నారు. ఇక్కడ ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులు, పీజీ చేస్తున్న వారితో సమానంలో వార్డుల్లో సేవలు అందించాల్సివుంది. దీంతో మిగతా హౌస్ సర్జన్లు, వైద్య విద్యార్థులపై అదనపు భారం పడుతోంది. ఈ హౌస్ సర్జన్లకు ఇప్పటి వరకూ కోడ్ రాలేదు. వీరంతా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కొనసాగుతుంటారు. మెడికల్ కాలేజీకి సైతం ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి ఉంది. అయితే పలు విభాగాల అధిపతుల సహాయ సహకారాలతో సక్రమంగా విధులకు హాజరుకావడం లేదు. కొందరు విభాగాధితులు వీరికి వంత పాడడంతో ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. దీంతో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సైతం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న గుసగుసలు ఉన్నాయి. ఈ హౌస్ సర్జన్ల తీరుపై రిమ్స్‌తో పాటు వైద్యబృందం వాట్సాప్ గ్రూపుల్లో చర్చ సాగుతోంది.

# పాపం.. పసిపిల్లలు



* విషపూరిత కాయలు తిని తీవ్ర అస్వస్థత
* గిరిజన గ్రామం బిత్తరబందలో ఘటన
* మృత్యువుతో పోరాడుతున్న చిన్నారులు
* కన్నీరుమున్నీరవుతున్న కుటుంబీకులు






**మందస, నవంబరు 20(వార్త):** పాపం పసిపిల్లలు ప్రాణాపాయస్థితిలో ఉన్నారు.. అభం, శుభం తెలియని ఆ చిన్నారులు విషపూరిత కాయలు తిని ప్రాణాల మీదకు తీసుకువచ్చారు. వివరాలిలా ఉన్నాయి. మందస మండలంలోని సాబకోట పంచాయతీలో బిత్తరబంద అనే గిరిజన గ్రామం ఉంది. ఒడిశాకు సరిహద్దులో ఉంది. ఈ గ్రామానికి చెందిన మూడేళ్ల సవర విక్రమ్, ఒడిశాలోని అక్కడ గ్రామానికి చెందిన నాలుగేళ్ల జన్ని గంగలు బిత్తరబంద గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చారు. వీరిద్దరూ ఆటలాడుకుంటూ.. పరిసరాల్లో ఉన్న ఉమ్మెత్తకాయలను తినే పండ్లగా భావించి, తినేశారు. దీంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న చిన్నారుల తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలపై హుటాహుటిన హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చిన్నారుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో, 108 వాహనంలో టెక్కలి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వారి పరిస్థితి విషమించడంతో రాగోలు జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి ఆందోళనకంగానే ఉంది. చిన్నారుల పరిస్థితి చూసి, తల్లి, దండ్రులు, బంధువులు కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు.



## కర్రీ.. వర్రీ!

* ఏది కొన్నా ఎనభయ్యే
* షాక్ కొడుతున్న కూరగాయలు ధరలు
* పేద కుటుంబాల్లో పచ్చడి మెతుకులే గతి

**సోంపేట, నవంబరు 20 (వార్త):** పేద మధ్యతరగతి కుటుంబాలు కూరగాయలు కొనేందుకు చేతులు రాని పరిస్థితి ఎదురైంది. సోంపేట మార్కెట్లో ప్రస్తుతం ఏది కొన్నా 80 రూపాయలే అని చెప్పడంతో వినియోగదారులు కంగుతింటున్నారు. కార్తీకమాసం దాదాపు ముగిసిపోయినప్పటికీ కాయగూరల ధరలు అమాంతంగా ఎగబాకడంతో పేద మధ్యతరగతి వర్గాలు వాటి దరిదాపుల్లోకి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుతం మార్కెట్లో బీరకాయలు కిలో 80 రూపాయలు, వంకాయలు కిలో 80 రూపాయలు, కాకరకాయ కిలో 80 రూపాయలు, దొండకాయలు కిలో 80 రూపాయలు, బెండకాయలు కిలో 80 రూపాయలు, కాలీఫ్లవర్ కిలో 80 రూపాయలతో వినియోగదారులను ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. నిత్యం కూరల్లో ఉపయోగించే టమోటో కూడా మిగతా వాటితో పోటీ పడుతూ కిలో 60 రూపాయలకు చేరుకోవడం గమనార్హం. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు ఏం కొనాలో ఏం తినాలో తెలియక లబోదిబోమంటున్నారు. కిలో కాయగూరలు కొనాల్సిన చోట పావు కిలో తోనే సరిపెట్టుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. చాలా పేద కుటుంబాల్లో ధరలు పెరుగుదల రీత్యా పచ్చడమెతుకులతోనే సరిపెట్టుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. మార్కెట్లో ఇష్టారాజ్యాంగ పెరిగిపోతున్న కాయగూరల ధరలపై నియంత్రణ లేకపోవడం గమనార్హం. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూరగాయల పంటలకు భారీగా నష్టం వాటిల్లడంతో సుదూర ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి వలన రేట్లు అధికమయ్యాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ సామాన్యుల బతుకు చాలా భారంగా మారిందని చెప్పవచ్చు.



# రథసప్తమికి.. పకడ్బందీ ఏర్పాట్లు

* ఏర్పాట్లపై ఎస్పీ, ఎమ్మెల్యే సమీక్ష
* దేవస్థానం ఆవరణ పరిశీలన
* భక్తుల భద్రతకు ప్రాధాన్యం:ఎస్పీ




**అరసవిల్లి, నవంబరు 20 (వార్త):** అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకల ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరం చేసింది. వేడుకలు ఎలాంటి అంతరాయం లేకుండా, భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి సమీక్షించారు. భక్తజన సందోహం, వాహనాల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ స్థలాలు, క్యూలైన్ల ఏర్పాటు, అత్యవసర ఆరోగ్య బృందాలు, అగ్నిమాపక సిబ్బంది వంటి అన్ని విభాగాల సన్నద్ధతను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జిల్లా ప్రజలకు అత్యంత ముఖ్యమైన ఈ ఉత్సవంలో భక్తులకు పూర్తి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నీరు, శానిటేషన్, విశ్రాంతి గదులు, వైద్య సేవలు, ప్రకటనా వ్యవస్థ వంటి శాశ్వత, తాత్కాలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ఏ శాఖలోనూ నిర్లక్ష్యం లేకుండా ప్రతి అధికారి తమ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయానికి వస్తే, అదనపు పోలీసు సిబ్బందిని కేటాయించడం, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, డ్రోన్ కెమెరాల ద్వారా జనసందోహంపై నిఘా వంటి కీలక అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక 'షీ టీమ్స్', పిల్లల సహాయ కేంద్రాలు (చైల్డ్ హెల్ప్ బూత్స్) ఏర్పాటు చేయాలని కూడా ఎస్పీ ఆదేశించారు. దేవస్థానం ఈఓ జీ.వి. ప్రసాద్ మాట్లాడుతూ రథసప్తమి రోజున లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా క్యూలైన్ షెల్టర్లు, తాగునీటి సదుపాయాలు, వైద్య సేవలు, పార్కింగ్ ప్రాంతాలు, స్నాన ఘాట్లు, శానిటేషన్ ఏర్పాట్లను విస్తృతంగా చేస్తున్నామని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తాగునీటి బండ్లు, అంబులెన్సులు, హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని అధికారులు స్థానిక సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో స్థానిక అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉపాధ్యాయుల మృతికి సంతాపం

**మందస, నవంబరు 20(వార్త):** హరిపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎరుకోల సోమేశ్వరరావు, మందస పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సీర గోపాలకృష్ణారావు మృతి పట్ల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అంపోలు త్రినాథరావు, వాయిలపెల్లి నారాయణరావు, సంఘం నాయకులు గుంట కేశవరావు, దువ్వు రామారావు, ఉప్పాడ రాజారావు, కొర్ల వాసుదేవరావు, జి.లక్ష్మీనారాయణ, వి.అభిమన్యు, డి.దామోదరరావు, కొర్ల పాపారావు సంతాపం తెలిపారు. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయునిగా, ఉదారవాదిగా, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా, అనేకమందికి ఆదర్శవాదిగా ఎరుకోల సోమేశ్వరరావు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అదేవిధంగా గోపాలకృష్ణారావు కూడా మంచి వ్యక్తి, పదిమందికి సాయపడే మనిషిగా గుర్తింపు పొందారన్నారు. వీరిద్దరి మరణం సంఘానికి తీరనిలోటన్నారు. సోమేశ్వరరావు, గోపాలకృష్ణ మరణాల పట్ల సంఘం నాయకులు సంతాపం తెలిపి, వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.




# రోడ్డుపైనే దుకాణం!

**-వ్యాపారుల ఇష్టారాజ్యం**

**-పట్టించుకోని అధికారులు**

**-గరుడకండి రోడ్డుకు మోక్షమెప్పుడో**

**పలాస, నవంబరు 20 (వార్త):** రహదారులు పైనే ఇష్టరాజ్యంగా వేలుస్తున్న దుకాణాలను గరుడకండి ప్రాంతీయులకు కంటిమీద కునుకు పడితే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రముఖ వాణిజ్య కేంద్రంగా బ్రాహ్మణతర్లకు ప్రధాన రహదారి కావడంతో నిత్యము వాహనాలు రాకపోకలతో కొద్దిగా ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రహదారులపై దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన సమస్యలు తీవ్రముగా ఉన్నాయి. వివిధ రెగ్యులర్ వ్యాపారాలు, టిఫిన్ సెంటర్లు, మాంసం,





పాలు దుకాణాలు, అక్కడె అక్కడ చేపట్టబడి రోడ్డు కుంచించుకుపోతోందని ప్రజలు వాపోతున్నారు. ఈదుకాణాలు ప్రధాన రహదారులను ఆక్రమించడంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రజా జీవనానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు.ఈ దుకాణాల వల్ల రహదారి పాయింట్ల వద్ద ఇబ్బందులు మితిమీరడం కారణంగా, ప్రజలు ఫిర్యాదులు చేసేవారిగా ఉన్నా, అధికారులు సరైన చర్యలు తీసుకుంటే కూడా పూర్తి స్థాయిలో సమస్యను పరిష్కరించడం కష్టం అవుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రహదారుల ఆక్రమణలకు ఫిర్యాదులు వచ్చినప్పుడు కొద్దిసార్లు తొలగింపులు జరిగినా, కొత్తదానివి ఏర్పడటం కొనసాగుతున్నాయని స్థానికలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దుకాణాలు రహదారులను వృద్ధి చేయడం, వ్యాపారంపై పర్యవేక్షణ చర్యలు మరింత వేగంగా తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు సూచిస్తున్నారు. రహదారపై బందోబస్తు లేకుండా పక్కకు దుకాణాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రహదారిపైనే దుకాణాలు ఏర్పాటు చేస్తున్నడంతో ట్రాఫిక్, పబ్లిక్ సేఫ్టీకి హాని కలిగిస్తోందని ప్రజలు అంటున్నారు. ఏదేమైనప్పటికీ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దుకాణాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## టీడీపీ నాయకుడు 'ఔగాన' ఉదారత



**మందస, నవంబరు 20(వార్త):** తెలుగుదేశం పార్టీ నాయకుడు, సోషల్ వర్కర్ ఔగాన ఈశ్వరరావు ఉదారతను చాటుకున్నారు. పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఆయన అలవాటుగా మార్చుకున్నారు. మందస మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 37వ టెన్నికాయిట్ పోటీలు జరగనున్నాయి. అదే గ్రామానికి చెందిన ఈశ్వరరావు పాఠశాలకు చెందిన సిబ్బంది, పీడీలు, వలంటీర్లుకు యూనిఫారంగా ఉండే టీషర్టులను అందజేశారు. సుమారు రూ.15వేలు విలువ చేసే ఈ దుస్తులను అందజేసి, క్రీడాస్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుగత సుందర్ సోలమన్, ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో భేటీ 'బచావో-భేటీ పడావో'




**మందస, నవంబరు 20(వార్త):** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ అధికారిణి పెద్దింటి అరుణ ఆధ్వర్యంలో మందసలో భేటీ 'బచావో-భేటీ పడావో' కార్యక్రమం జరిగింది. ఆడపిల్లలను బాహ్య ప్రపంచం నుండి ఎలా రక్షించుకోవాలి.. కౌమారదశలో ఉన్న పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత ఎలా తీసుకోవాలి వివరించారు. అనంతరం ప్రాజెక్ట్ కార్యాలయంలో భేటీ బచావో-భేటీ పడవో ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ పి.అరుణ, సూపర్ వైజర్లు సీహెచ్ వీ రామలక్ష్మి, పి.జయలక్ష్మి, జె.లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరసన్నపేట ఈవో ద్రాక్షాయనికి పదోన్నతి



**నరసన్నపేట, నవంబరు 20(వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయితీ కార్యనిర్వహణ అధికారి పల్లి ద్రాక్షాయణికి ప్రభుత్వం డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గురువారం మధ్యాహ్నం వెలువడిన ఈ జీవో ప్రకారం, ఆమెకు శ్రీకాకుళం జిల్లాలో అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## స్కూల్ కాంప్లెక్స్ లు సజావుగా నిర్వహించాలి




**ఇచ్ఛాపురం, నవంబరు 20(వార్త):** మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల అకడమిక్ మానిటరింగ్ కమీటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 22న జరగబో స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ, 10వ తరగతి ఆన్లైన్ లొ నామినల్ రోల్ సబ్మిట్ చేసి విధానం గూర్చి,10 వ తరగతి 100 రోజుల ప్రణాళికలు,, 10 వ తరగతి స్టడీ హవర్స్ నిర్వహణ, సి డి గ్రేడ్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ద,నియోజక వర్గ స్థాయి ఆటల పోటీలు నిర్వహణ పై వివరించారు. ఈ సంవత్సరం జరగబోవు 10వ తరగతి పరీక్ష ల లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, 22న జరగబోవు స్కూల్ కాంప్లెక్స్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారులు తెలియజేసారు. సమావేశంలో మండల విద్యాశాఖాదికారులు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్‌లు, అకడమిక్ మానిటరింగ్ కమీటీ సభ్యులు, సి.ఆర్.ఏంటిలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులందజేసిన ఎంఈఓ



**జలుమూరు, నవంబరు 20(వార్త):** జలుమూరులోని శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల ఈ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంఈఓ బమ్మిడి మాధవరావు బహుమతులను అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థులకు పోటీతత్వాన్ని పెంచే దిశగా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు.

## ప్రమాదకరంగా ప్రయాణాలు

**నరసన్నపేట, నవంబరు 20(వార్త):** ఫుట్‌బోర్డు ప్రయాణం అతి ప్రమాదకర మని ప్రచారం చేస్తున్నా కొంతమంది విద్యార్థులు అలాంటి ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. నరసన్నపేట నుంచి టెక్కలి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో గురువారం ఉదయం ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. తగినన్ని బస్సులు లేకపోవడం, అధిక రద్దీ కారణంగా ఇలా ప్రయాణించవలసి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**మెళియాపుట్టి, నవంబరు 20(వార్త):** విద్యార్థులు విద్యార్థి దశ నుండే పాఠశాలల్లో పాఠ్యాంశాలతో పాటు గ్రామాలలో ఉన్న గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక శాఖగ్రంథాలయంలో గ్రంథాలయధికారిని అనురాధ నేతృత్వంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, ఎంఈఓ ఎస్. దేవేందరరావు, సబ్ ఇన్స్పెక్టర్ పి. రమేష్ బాబులు విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులకు గ్రంథాలయలలు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రంథాలయంలో సబ్జెక్ట్ పుస్తకాలతో పాటు రామాయణ మహాభారత ఇతిహాస గ్రంథాలతోపాటు కాంపిటేటివ్ పరీక్షలకు వెళ్లనున్న యువతకు సైతం కావలసిన పుస్తకాలు, చిన్నపిల్లలకు సంబంధించి నీతి వాక్యాలు పుస్తకాలు, చిత్రలేఖన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారి సందర్భంగా అనేక అంశాలను తెలియపరిచారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవలలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, రంగవల్లికలు, కవితల తదితర పోటీలలో గెలుపొందిన వారికి అతిథులుగా వచ్చిన వారు బహుమతి ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, నలంద పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ జె జె ఎస్ ప్రతాప్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, పి ఈ టి, స్వరూప, శాంతి కుమారి, నీలిమ, మహిళా పోలీస్ భారతి, రీడర్స్ ప్రియాంక, గణేష్, సహాయకురాలు హేమలత, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ




**మందస, నవంబరు 20(వార్త):** భగవాన్ శ్రీసత్యసాయి శతవర్ష జయంతి సందర్భంగా మందస పట్టణం, పరిసర గ్రామాల్లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. 105 దుప్పట్లు, 100 చీరలను పేదలకు అందజేశారు. మందస పట్టణంలో సామాజికవేత్త గిన్ని తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ కంచిబెహరా తదితర పెద్దల చేతుల మీదుగా దుప్పట్లు, చీరలు అందజేశారు.

మూలిపాడులో సర్పంచ్ గుసిరి వెంకటరావు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ వూన ఈశ్వరరావు, యూత్ కన్వీనర్ మద్ది శివ, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**మందస, నవంబరు 20(వార్త):** పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం ఉంటుందని శాతవాహన విద్యాసంస్థల ఏఓ బి.శివ అన్నారు. మందస మండలంలోని హరిపురం శాతవాహన జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బైరిసారంగపురం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా 2వ రోజు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర, క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా శివ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాలను శుభ్రంచేసి, శానిటైజేషన్, క్లోరినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పీఓ రామకుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మీడియా కమ్యూనికేషన్ కోఆర్డినేటర్‌గా అన్వేష్



**ఇచ్ఛాపురం, నవంబరు 20(వార్త):** గుంటూరు, కృప మినిస్ట్రీస్ ఆవరణలో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ కార్యక్రమము ఘనముగా జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ గా డాక్టర్ ప్రత్తి అన్వేష్ ను నియమించారు. దైవ సేవకులు పాల్గొని రాష్ట్రం లో క్రైస్తవానికి వ్యతిరేకమూగ జరుగుతున్న పరిస్థితులు, సంఘాలు, దైవ సేవకులు ఏరకము ధైర్యముగా ఉండాలో పెద్దలు మంచి ఆలోచనలు చేశారు . ముఖ్య అతిథిగా స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డా, ప్రత్తి అన్వేష్ పాల్గొన్నారు, నేషనల్ ప్రెసిడెంట్ బిషప్ రెబ్బ ఇమ్మనీయేల్, స్టేట్ ప్రెసిడెంట్ కే.ప్రభాకరరావు, ఫౌండర్ సెక్రటరీ రెవ.డా.పి.జీవన్‌కుమార్, అడ్వైర్ అడిషనల్ డిజిపి కుంచోడి బాబూరావు, జాయింట్ సెక్రటరీ జేమ్స్, వికె కుంపట్ల, ఆల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి




**మందస, నవంబరు 20(వార్త):** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందస మండలంలోని ఉమాగిరిలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. వీటితో వచ్చే సమస్యలు, యువత తప్పుదోవ పడుతున్న విధానాలు వివరించారు. వీటిని ఒక్కరు కూడా నిర్మూలించడానికి సంకల్పం అనే మంచి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, దీని ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. అనంతరం ఉమాగిరి గ్రామంలో జరిగిన ర్యాలీలో పాల్గొని, గ్రామస్తుల్లో చైతన్యం కలగజేశారు. కార్యక్రంలో భాగంగా ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి(మందస) ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారికి తగిన సూచనలు, సలహాలను కంటి నిపుణులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొంగి ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ బి.మోహనరావు, పీఓ మన్మథరావు, గ్రామపెద్ద శిస్తు బాపూజీ, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 26న జరిగే నిరసనను జయప్రదం చేయాలి

**పలాస, నవంబరు 20(వార్త):** రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఈ నెల 26న జరిగే నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని కార్మిక, రైతు,సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ, సిపిఐ ఎం యల్ న్యూ డెమోక్రసీ, లిబరేషన్ నాయకులు యన్ గణపతి, వంకల మాధవరావు, మద్దిలి రామారావులు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వల్ల కార్మికులు, రైతులు బానిసత్వం లోకి నెట్టబడ్డారని అన్నారు. ఈ చట్టాలు రద్దు కోసం, గత నాలుగు ఏళ్లుగా అటు ఢిల్లీ కేంద్రంగా రైతులు, దేశ వ్యాప్తంగా కార్మికులు, రైతులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. నవంబర్ 26 రైతులు ఢిల్లీ కేంద్రంగా పోరాటం ప్రారంభించిన రోజని, అదే రోజున మన నిరసన తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 26 న కాశీబుగ్గ రైల్వే స్టేషన్ రోడ్ నుండి కాశీబుగ్గ బస్టాండ్, గాంధీ బొమ్మ వరకు నిరసన ర్యాలీ చేపడతామని, ఈ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు టి అజయ్ కుమార్, యన్ ఢిల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

### - పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, నవంబరు 20(వార్త):** ఆధ్యాత్మికత అంటే "మానవ సేవయే మాధవ సేవ"అని, దాని అర్థం ప్రతిఫలాలు ఆశించకుండా ఇతరులకు సహాయం చేయడమే మనిషి లక్షణమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రశాంతి మందిరంలో జరిగిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకల కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తూనే, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అంశాలకు మద్దతు తెలపని చెప్పారు. ఆధ్యాత్మికత సారాంశం సేవ చేయడమేనాని, ఆధ్యాత్మికత అంటే ఆత్మతో, స్వీయ నిజత్వంతో అనుసంధానం. అదే నిజమైన ఆధ్యాత్మికత ఉన్న వారు ప్రతిఫలాలు ఆశించకుండా ఇతరులకు సేవ చేయడం, సహాయం చేయడం ద్వారా వారి ఆత్మస్థితిని పటిష్టం చేసుకుంటారని అన్నారు. వారు సమాజంలో నిజమైన సేవ చేసినవారు అవుతారని చెప్పారు. మానవ సేవను చేయడమే నిజమైన ఆధ్యాత్మికతనని, "మానవ సేవయే మాధవ సేవ" అనే మాటకు అర్థమన్నారు. మానవులలోని పరమాత్మను గుర్తించి, ప్రతి వ్యక్తిలో భగవంతుడుని దర్శించి, అవసరమైన వారికి సహాయం చేయడం అత్యుత్తమ ఆధ్యాత్మిక కార్యకలాపానికి నిదర్శమని అన్నారు. ఇది కేవలం మానవతా సేవ కాకుండా, ఆధ్యాత్మిక సేవ కూడా అవుతుందని, అటువంటి సేవలు స్వామి వివేకానందులు, ఇతర ఆధ్యాత్మిక గురువులచే కూడా గొప్ప సేవగా చెప్పారని తెలిపారు. ఆధ్యాత్మికతలో ధ్యానం, స్వాధ్యాయం, మంచితనం, మాటలు, దయ కలిగి ఉండటం ముఖ్యమైనవని తెలిపారు. అది మనం జీవితాన్ని పొందుతున్న దైవ ప్రణాళికను అనుసరించడం, బుద్ధి పటిష్టంగా ఉంచుకుని మానసిక శాంతిని, ఆత్మ విజ్ఞానాన్ని పూజించడంలోనే ప్రగతితో కొనసాగుతుందని అన్నారు. ఆధ్యాత్మికత మనలో నిరస్వరూప ఆత్మను తెలుసుకుని, తన ఆత్మస్థితిని పటిష్టం చేసుకుని, దైవాన్ని ప్రతీ వ్యక్తిలో చూడడమే అని తెలిపారు. ప్రతిఫలాలు ఆశించకుండా మానవ సేవ చేయడం అంటే నిజమైన ఆధ్యాత్మికతని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఇప్పిలి తిరుమల, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, సేవాదళ్ ఆర్డినేటర్ పొట్నూరు శ్రీనివాస్, సాధనా శిబిరం ఇంచార్జ్ జామి శ్రీను, డోకి రామారావు, డోకి జగదీష్, సూర్యప్రకాశ్, బోయిన కామేశ్వరరావు, మల్లా శరత్, రాజేష్, రఘురామ్, మద్ది కామేశ్వరరావు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### కర్షకులకు కూటమితోనే

# నిజమైన భరోసా

### టిడిపి నాయకుడు దువ్వాడ శ్రీకాంత్



**పలాస, నవంబరు 20(వార్త):** రైతాంగానికి కూటమి ప్రభుత్వంతోనే నిజమైన భరోసా కల్పించిందని చెప్పడానికి అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద రెండో విడత అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ నిధులు విడుదల చేయడమేనని తెలుగుదేశం పార్టీ పలాస నేత దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. గురువారం ఆయన పలాసలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా కర్షకులకు సంవత్సరానికి 20000 పెట్టుబడి సాయం ఇస్తామని మాట ఇచ్చినట్లుగానే కూటమి అధికారంలోకి రాగానే మొదటి విడతలు 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందని, మరలా రెండో విడత 7000 జమచేసి రైతుల విశ్వాసాన్ని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులు అర్హులుగా గుర్తించబడ్డారని, కూటమి ప్రభుత్వం రూ.2, 342.82 కోట్లు, కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.831.51 కోట్లు మొత్తం రెండో విడతగా రూ.3,174.43 కోట్లు జమ చేయనుందని దువ్వాడ శ్రీకాంత్ స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి కాపాడే పథకం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ అని అన్నారు. ఈ పథకం ద్వారా రైతు కుటుంబాలకు సంవత్సరానికి సుమారు 20000 రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. రైతు కుటుంబాలకు పెట్టుబడి సాయం, భరోసా ఇచ్చే సంక్షేమ పథకం అని అన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా అన్నదాతలకు పురుగు మందులు వాడటానికి డ్రోన్ యంత్రాలు అందిస్తుందని, కాలానికి అనుగుణంగా వ్యవసాయ యాంత్రికరణ , రాయితీలు, పెట్టుబడి సాయం అందిస్తున్న వ్యవసాయ రంగానికి పెద్దపేట వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మే నన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సమస్యలను అర్థం చేసుకొని, ఒక్కొక్కరికి తగిన విధంగా న్యాయం చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో పలాస నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి వనరులు ద్వారా మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించే క్రమంలో ఆఫ్ షోర్ ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి చేయగా, పెండింగ్ లో ఉన్న పనులు పునః ప్రారంభం కాబడ్డాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కళింగ దళ్ వంటి ప్రాజెక్టులు మరింత ఆధునికరించే అవకాశాలు ఉన్నాయన్నారు. అన్నదాతలు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి రైతాంగం ఎంతో రుణపడి ఉంటారన్నారు.

## గ్రంథాలయాలతోనే ఉజ్వల భవిత

**శ్రీకాకుళం, నవంబరు20 (వార్త):** గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారం రోజులుగా జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, పుస్తక ప్రియులు గ్రంథాలయాలను సందర్శించడం ద్వారా కొత్త విషయాలతో పాటు జీవితంలో ఉపయోగపడే మెళుకువలను తెలుసుకోవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో కొందరు సోషల్ మీడియాకు అలవాటుపడి తమ ఉజ్వల భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు, గురువులకు, జిల్లాకు మంచి పేరు తేవాలన్నా, జీవితంలో మంచి కొలువులు సాధించాలన్నా గ్రంథాలయ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ఆయన యువతను కోరారు. అనంతరం, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు పాండ్రంకి శంకర్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆరికతోట కనకరాజు, ముట్నూరు ఫణీంద్రశర్మ, సోడవరం.ఈశ్వర్రావు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ భాస్కరరాజా, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రస్తుత టెక్నాలజీకి మూలం గ్రంథాలయాలు

శ్రీకాకుళం నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దువ్వు చక్రఫాణి, ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి మూలం గ్రంథాలయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.శివ శంకర్ మాట్లాడుతూ పుస్తక పఠనంపై ఆసక్తి చూపించాలన్నారు. కళాశాల లైబ్రేరియన్ పి.వై కమల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న గొప్ప వ్యక్తులు గ్రంథాలయాలను వాడుకొని ఉన్నత శిఖరాలలో ఉన్నారని, మన కళాశాలలో ఉన్న గ్రంథాలయంను విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం గత వారం రోజులుగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన జూనియర్ లెవల్, సీనియర్ లెవెల్ విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిథి చేతులు మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు డొంకూరు విద్యార్థులు



**ఇచ్ఛాపురం, నవంబరు 20(వార్త):** రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ ఖో ఖో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకూరు ఆరు గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు జి హేమ కుమారి ఆధ్వర్యంలో జరిగినటువంటి అభినందన కార్యక్రమంలో భాగంగా ఇటీవల శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగినటువంటి అండర్ 17 బాల బాలికల ఖో ఖో ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయిన వారి లో బాలకల విభాగం లో 1.. మీనా 2. ధనలక్ష్మి బాలురు విభాగం లో 1.. రవి 2. దేవరాజు 3.నవీన్ . జస్వంత్ ఎంపిక అయ్యారు. కాకినాడ డి ఎస్ స్టేడియంలో ఈ నెల 22,23 తేదీ లలో పాల్గొంటారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల కమిటీ చైర్మన్ కె జానకి రావు, ఉపాధ్యాయులు. వెంకటరమణ, గోవిందా రావు, శ్రీహరి, కృష్ణ రావు, పద్మావతి, సువర్ణ, సేసాశ్రీ, గంగవేణి, ఈశ్వర్ రావు, రాఘవేంద్ర, వెంటేశ్వర్రావు, గ్రామ పెద్దలు విద్యార్థులు విద్యార్థులు అభినందించారు.

# తుఫాన్ బాధితులకు ఆర్థికసాయం



**ఇచ్ఛాపురం, నవంబరు 20(వార్త):** హరిపురం పంచాయతీ, బొడ్డకాలి గ్రామంలో మొన్న వచ్చినటువంటి మోంత తుఫాన్ ప్రభావానికి బొడ్డకాలి గ్రామంలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన పులి సోమయ్య పెంకుటిల్లు గోడ కూలిపోవడం జరిగింది. దీంతో కుటుంబకులు రోదిస్తున్న సందర్భంలో జనసేన పార్టీ ఇచ్ఛాపురం మండల అధ్యక్షురాలు దుర్గాసి నిలవేణి రెడ్డి ద్వారా వార్త తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లొల్ల రాజేష్ తుఫాన్ బాధిత కుటుంబానికి పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి అలాగే నిత్యవసర సరుకులు అందించారు. అనంతరం ఊరు శివారులో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయమును సందర్శించి అభివృద్ధి పనులు నిలిచిపోయి ఉన్నందువలన అక్కడ ప్రజలు దేవాలయం కు చుట్టూ ప్రహరీ వాల్ నిర్మించాలని తెలియజేశారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు మరియు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు దేవాదయ శాఖ దృష్టికి తీసుకువెళ్తానని అభివృద్ధి పనులకు జరిగే విధంగా కృషి చేస్తానని లొల్ల రాజేష్ హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో , మున్సిపాలిటీ ఇన్చార్జ్ రోకళ్ల భాస్కరరావు, సోంపేట మండల నాయకులు పెద్దింటి రవీంద్ర వర్ధన్, జన సైనికులు లండ శ్రీనివాస్ రెడ్డి, బుద్దాల అశోక్, చక్రవర్తి, అప్పన్న రెడ్డి, లండ చిన్నయ్య రెడ్డి, పుల్లి శివ, ప్రకాష్, దక్కత టింకు, పడాని పరుశురాం, దేవరాజు, కొత్తపల్లి బలరాం,వాసు, రంగాల విక్కి, రత్నాల సురేంద్ర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు.. మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**శ్రీకాకుళం, నవంబరు20(వార్త):** అక్రిడిటేషన్లు దరఖాస్తు చేసుకోదలచిన జర్నలిస్టులు తమ పేపర్లు ఛానల్స్ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కమ్మినాన చెన్నకేశవరావు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు విజయవాడ నుండి రాష్ట్రంలోని అందరు జిల్లా అధికారులతో గురువారం ఆయన జూం కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్ద పత్రికలు, శాటిలైట్ ఛానల్స్, ఎంపానెల్డ్ చిన్న పత్రికలకు సంబంధించి డాక్యుమెంట్లను సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ కార్యాలయంలో పేర్లను నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఎం ప్యానల్ కానీ చిన్న పత్రికలు, సొంత రన్నింగ్ కేబుల్ కలిగి యున్న కేబుల్ నెట్వర్క్ జర్నలిస్టులు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వద్ద పత్రిక లకు సంబంధించిన పత్రములను సాఫ్ట్ కాపీలు హార్డ్ కాపీలు అందజేసి నమోదు చేసుకోవాలన్నారు. https://mediarelations.ap.gov.in వెబ్ సైట్ లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**నరసన్నపేట, నవంబరు 20(వార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 47 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.25,17,677ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, శాసనసభ్యులు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోగులకు రొట్టెలు.. పండ్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, నవంబరు 20(వార్త):** భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి మహోత్సవములో యువజన దినోత్సవం సందర్భం గా స్వామి వారి1940 సంవత్సరం అక్టోబర్ 20వ తారీకున తన అవతార దిన ప్రకటన చేశారు. ప్రతినెల 20వ తారీఖున యువజన దినోత్సవలో వివిధ సేవలు సమాజానికి అందజేయాలని స్వామి సూచించారు.సమాజ సేవ యే-సత్య సాయిసేవగా అందరికీ చెప్పారు. యువజనలు గవర్నమెంట్ హాస్పిటల్ అనారోగ్యాలకు పళ్ళు రొట్టెలు ఆరోగ్య నిమిత్తమై పంచిపెట్టారు. వారందరికీ స్వామి ఆరోగ్యం చేకూర్చాలని స్వామి ని ప్రార్థించారు.

## పదోన్నతులపై పీఆర్ సంఘ సభ్యుల హర్షం



**నరసన్నపేట, నవంబరు 20(వార్త):** ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదోన్నతులపై జిల్లా మినిస్ట్రీయల్ పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి నారాయణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. నరసన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సిబ్బందికి ప్రమోషన్లు కల్పించడం ఆనందదాయకమని అన్నారు. జిల్లాలో మొత్తం 17 మంది సీనియర్ సహాయకులకు పదోన్నతులు లభించాయని తెలిపారు. పలువురు సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**కొత్తూరు, నవంబరు 20(వార్త):** కొత్తూరు పంచాయతీలోని స్థానిక గ్రంథాలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులలో పఠనాసక్తిని, సృజనాత్మకతను పెంపొందించేందుకు గత 7 రోజులుగా డిబేట్ , వ్యాసరచన మరియు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రథమ మరియు ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి గోవిందరావు కొత్తూరు ఎంపీటీసీ-3 ప్రతినిధి తొంపల తిరుపతి రావు హాజరయ్యారు. అతిథులు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, చిన్ననాటి నుండే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

## ఆదిత్య కళాశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**మందస, నవంబరు 20(వార్త):** మందస మండలం ఆదిత్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం కార్యక్రమాల్లో భాగంగా గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. పితా తోలి, కాలనీ గ్రామంలోని ప్రజలు, వృద్ధులు కు వాళ్లకు సంబంధించి బిపి ,షుగర్ , రక్త పరీక్షలు వంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది.. విద్యార్థులు గ్రామంలో వైద్య కార్యక్రమాలు నిర్వహించడం వలన ఎంతో మంది వృద్ధులు మేలు జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు కళాశాల యాజమాన్యాలకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు విద్యార్థులకు సేవాభావం పెంపొందించాలని శుభ పరిణామం అని ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వనజకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సురక్ష కంటి ఆసుపత్రి డాక్టర్ తారకేశ్వర్ రావు 45 మంది కి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డా. భారతి , జ్యోతి, కాంతారావు, ఏఎన్ఎంలు, స్థానిక ఆశ వర్కర్లు , పిఓ కృష్ణ, రవిశంకర్ అధ్యాపకులు వాలంటీర్లు, ప్రిన్సిపల్ ప్రవీణ్ , ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ క్యాడెట్ల రక్తదానం

**పలాస, నవంబరు 20(వార్త):** ఎస్బిఎస్వైఎం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ టి. ప్రవీణ్ కుమారి అధ్యక్షతన, కాలేజీ ఆవరణలో గురువారం 77వ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం-జరిగింది. ఈ రక్త దానంలో ముఖ్యముగా ఎన్సిసి క్యాడెట్స్ 20 మంది 20 యూనిట్స్ ను, ప్రాణదాత బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు దానం చేయడం ఇరిగింది. అందుకు గాను ప్రిన్సిపల్ ప్రవీణ, క్యాడేట్లకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కేర్ టేకర్ వంకల రాజు మరియు వుమెన్ కేర్ టేకర్ పి. జయమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ

# వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం





## మృతుల కుటుంబాలను పరామర్శించిన శివాజీ

**మందస, నవంబరు 20(వార్త):** మందస మండలంలోని పలు గ్రామాల్లో చెందిన ఇటీవల మరణించిన వారి కుటుంబాలను మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ గురువారం పరామర్శించారు. అంబుగాం గ్రామానికి చెందిన వర్రి నరసింహమూర్తి, లింబుగాంనకు చెందిన మండల పండయ్య, సింకాపుట్టుగలోని బొడ్డు గణపతి, హరిపురంలోని ఎరుకోల సోమేశ్వరరావు, మందస పట్టణానికి చెందిన సీర గోపాలకృష్ణలు ఇటీవల మరణించారు. మృతి కుటుంబాలను పరామర్శించి, సంతాపం తెలిపారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఉన్నారు.



## నిజాయతీ చాటుకున్న విద్యార్థి




**ఇచ్ఛాపురం, నవంబరు 20(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి గొల్ల వీధి కి చెందిన విద్యార్థి నిజాయతీ చాటుకున్నాడు. అదే వీధికి చెందిన మాజీ సైనికోద్యోగి దక్కత విశ్వనాధ్ రెడ్డి తన మెడలో ఉన్న 2 తులాల గోల్డ్ చైన్ పోగొట్టుకున్నాడు. అది దొరికిన విద్యార్థి రోహిత్ పూరి బాధితునికి అప్పగించాడు. మూడు లక్షల రూపాయలు విలువ చేసే గోల్డ్ చైన్ తిరిగి అప్పగించినందుకు ఎమ్మెల్యే అశోక్ సమక్షంలో విద్యార్థి నిజాయితీని అభినందించారు.

## ప్రమాద బాధితునికి సీఎం సహాయనిధి



**సోంపేట, నవంబరు 20(వార్త):** సోంపేటకు చెందిన రోడ్డు ప్రమాద బాధితులు గేదెల తాతారావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1,20,000 ఆర్థిక సహాయం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు చేతుల మీదుగా గురువారం అందజేశారు. కొన్ని నెలల క్రితం సమీపంలో పాలవలస గ్రామంలో జరిగిన సంబరాలకు వెళ్లి తిరిగి వస్తుండగా జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో తాతారావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ పరిస్థితిని స్థానిక టిడిపి నేత, శ్రీ కోదండ రామ ఆలయ చైర్మన్ బీన ఆనంద్ ఎమ్మెల్యే అశోక్ దృష్టికి తీసుకువెళ్లి ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు సహాయం దక్కడంతో ఆ కుటుంబీకులు హర్షం వ్యక్తం చేశారు. చెక్కు పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు పొందూరు రాజు, పట్టణ జనసేన యువనేత బీన ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ సందీప్‌కుమార్‌కు శుభాకాంక్షలు



**జి.సిగడాం, నవంబరు 20(వార్త):** జి.సిగడాం నూతన ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న వి.సందీప్‌కుమార్‌ను టీడీపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశరు. వీరిలో టీడీపీ మండల అధ్యక్షులు కుమరాపు రవికుమార్, జనసేన మండల అద్యక్షులు మీసాల రవి కుమార్, టిడిపి సీనియర్ నాయకులు టంకాల మౌళీశ్వరరావు, సర్పంచ్ బోగాది అప్పలనాయుడు, మజ్జి కన్నంనాయుడు,గబ్బర్ సింగ్ తదితరులు ఉన్నారు.

## ఆశాజనకంగా కొత్త వరి వంగడం ఆర్జీఎల్ 7039



**సోంపేట, నవంబరు 20(వార్త):** సోంపేట మండలం బారువ గ్రామ పరిధిలో ప్రయోగాత్మకంగా సాగు చేసిన కొత్త వరి వంగడం ఆర్ జి ఎల్ 7039 ఆసాజనకంగా ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు బారువ సమీపంలో తెప్పల శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రంలో సాగులో ఉన్న ఈ కొత్త వెరైటీని రాగోలు వ్యవసాయ పరిశోధనాక్షేత్రం శాస్త్రవేత్తలు డాక్టర్ మధు కుమార్, డాక్టర్ ఉదయ్ కుమార్, సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు టి భవాని శంకర్రావు, మండల వ్యవసాయ అధికారి బి నరసింహమూర్తి కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పలువురు రైతులతో కలసి పరిశీలించారు. అధిక దిగుబడులతో పాటు నాణ్యత కూడా బాగానే ఉందని గుర్తించారు. జిల్లాలో సాగు చేస్తున్న మిగతా వెరైటీలు కన్నా ఈ కొత్త రకం చాలా బాగుందని వచ్చే ఏడాది నుంచి రైతుల పంపిణీ కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

**మందస, నవంబరు 20(వార్త):** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని మందస ఎంఈఓ ఎం. భాస్కరరావు, మందస సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, సూర్యోదయ స్కూల్ డైరక్టర్ మోణంగి నాగేశ్వరరావు, మందస పంచాయతీ ఈఓ బమ్మిడి నవీన్ కుమార్, గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి అన్నారు. మందస పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు మొబైల్కు ఎడిక్ట్ కాకుండా, పుస్తకాలను చదువుకోవాలన్నారు. మందస గ్రంథాలయాన్ని లైబ్రేరియన్ విజయలక్ష్మి ఎంతో అభివృద్ధి చేశారని, మంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. గ్రంథాలయాధికారిణి జె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.



# శభాష్ తహసీల్దార్..!

**-రాజకీయ ఒత్తిళ్లను అధిగమించి విధులు నిర్వర్తించిన బాలకృష్ణ**

**-ప్రశంసల జల్లు కురిపిస్తున్న ప్రజలు**

**కొత్తూరు, నవంబరు 20(వార్త):** రాజకీయ చదరంగంలో సామాన్యుల బతుకులు నలిగిపోకూడదని, ప్రజా సేవే అధికారికి ఉండాల్సిన నిజమైన అలంకారమని కొత్తూరు తహసీల్దార్ కె.బాలకృష్ణ నిరూపించారు. రాజకీయ ఒత్తిళ్లతో సతమతమవుతున్న పాతపట్నం నియోజకవర్గంలో, ఒక అధికారి చూపిన తెగువ ఇప్పుడు అందరికీ ఆదర్శంగా నిలిచింది. నెల రోజులుగా కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో పాలన పడకేసింది. అధికార కూటమి నాయకుల నుండి వచ్చిన తీవ్ర రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తహసీల్దార్ బాలకృష్ణ సెలవుపై వెళ్లాల్సి వచ్చింది. దీని ప్రభావం నేరుగా సామాన్య ప్రజలపై పడింది:కుల, ఆదాయ, రేషన్, ఓబిసి, ఈడబ్ల్యూఎస్, స్టడీ సర్టిఫికేట్లు వంటి అత్యవసర సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు, బలహీన వర్గాల ప్రజలు ధ్రువీకరణ పత్రాలు లేక తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలు చూసి చలించిపోయిన తహసీల్దార్ బాలకృష్ణ, తన సెలవును, రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టారు. ఉన్నతాధికారుల నుండి ప్రత్యేక అనుమతి తీసుకొని, ఎటువంటి బెదురు లేకుండా కార్యాలయానికి వచ్చారు.కేవలం ఒక్క రోజులోనే, నెల రోజులుగా పెండింగ్‌లో ఉన్న వందలాది ధ్రువీకరణ పత్రాలకు వ్యక్తిగతంగా డిజిటల్ సంతకాలు చేసి క్లియర్ చేశారు.రాజకీయ ఒత్తిళ్లు ఎలా ఉన్నా, ప్రజల కష్టం ముందు నా ధర్మమే గొప్పది. ఒక ప్రజా సేవకుడిగా నా విధిని నేను నిర్వర్తించాను అని తహసీల్దార్ బాలకృష్ణ పరోక్షంగా తన చర్యల ద్వారా చాటిచెప్పారు.

### ప్రజల హర్షం

తమ భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితి తొలగిపోవడంతో విద్యార్థులు, నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా తమ కోసం నిలబడిన తహసీల్దార్‌కు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు తలొగ్గకుండా విధి నిర్వహణ చేసిన బాలకృష్ణ తీరుపై మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది.



# అత్యంత వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**-జనసేన కొరికాన దంపతుల ఆధ్వర్యంలో నిర్వహణ**



**మెళియాపుట్టి నవంబరు 18 (వార్త):** మెళియాపుట్టి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం సుడా చైర్మన్ కొరివాస రవికుమార్, జనసేన సీనియర్ నాయకురాలు కొరికాన భవాని దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజా మహోత్సవ కార్యక్రమాన్ని అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేరళ రాష్ట్రం నుంచి అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు యం. యన్. రేజికుమార్ సంబ్రూది హాజరై మేళతాళాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషే కాలతో మహా పడిపూజా మహోత్సవాన్ని ప్రారంభించారు. శ్రీమన్ గోపినిండాలి హయగ్రీవ, శేషసాయి నారాయణచార్యుల నేతృత్వంలో దైవ సంబంధ కార్యక్రమాల్ని చేపట్టే విధానంపై ప్రజలంతా ఆనందహర్షతిరేఖలు వ్యక్తం చేస్తున్నారు. పాతపట్నం నియోజకవర్గ పరిదిలో ఉన్న మెళియాపుట్టి మండల పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో అయ్యప్పస్వామి దీక్ష చేస్తున్న భక్తులు, భవాని భక్తులు, స్థానిక ప్రజలు ఈ పూజలో పాల్గొన్నారు. విద్యుత్ అలంకరణ నడుమ భజన పాటలు, శరణు గోషాలతో ఆత్యంత వైభవంగా పడిపూజా మహోత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి పూజ కోసం వేసిన ఆలయ నిర్మాణం వలే ఏర్పాటుచేసిన దేవాలయ సెట్ తో పాటు పూల అలంకరణలు, లైటింగ్, సౌండింగ్ సెట్టింగ్ లు ప్రతీ ఒక్కరికి ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కొరిరాస రవికుమార్, భవానిలు మాట్లాడుతూ అయ్యప్ప స్వామిపై అంకిత భావంతో ఈ మహా పడిపూజా కార్యక్రమాన్ని నిర్వహించామని, పాతపట్నం నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితం సాగించాలని అయ్యప్ప స్వామి వారిని ప్రార్థించామన్నారు. గురు స్వామి మరియు సింగర్ బాలాజీ స్వామి గారి దైవ సంబంధ పాటలకు అయ్యప్ప స్వామి భవాని, భక్తులతో పాటు ప్రజల సైతం మంత్రముగ్ధులయ్యారు. పూజానంతరం అయ్యప్ప స్వామి భవాని భక్తులతో సుమారు 2000 మందికి పైగా అందరికీ తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. దైవ సంబంధమైన ఇటువంటి కార్యక్రమాలు ఈ నియోజకవర్గ పరిధిలో ఎప్పుడు ఎక్కడ ఎవరు నిర్వహించలేని మహా పడి పూజా కార్యక్రమాన్ని కోరికన రవికుమార్, భవాని దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని మండల నలుమూలలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజానీకం తెలియజేస్తున్నారు. అంతకుముందు చాపర శ్రీ రాజరాజేశ్వరి పీఠాధిపతులు, శ్రీ పరసుఖనందనాధ దీక్షనామదేయులు వనమాలి వెంకట రమణమూర్తి శర్మ సోదరులకు పూర్ణకుంభముతో పూజారులు స్వాగతం పలికారు. ఈ మహా పడి పూజా మహోత్సవానికి కొరికాన కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, అయ్యప్ప స్వాములు, భవాని మాల ధారణ భక్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజానీకం, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# పీర్లకొండకు.. పోటెత్తిన భక్తులు

**✻తరలివచ్చిన ఆంధ్రా, ఒడిశావాసులు ✻మెట్లు, దర్గా, మసీదులో పూజలు ✻సీఐ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ✻అక్కడ ముస్లింలే పూజారులు ✻మతసామరస్యానికి ప్రతీగా పీర్లకొండ యాత్ర**





**ఇచ్ఛాపురం,నవంబరు20 (వార్త):** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్లకొండ యాత్రకు భక్తులు పోటెత్తారు. ప్రతి ఏటా మార్గశిర గురువారాల్లో పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఈ ఏడాది కూడా ఆంధ్రా, ఒడిశా ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో పీర్లకొండ కిటకిటలాడింది. మెట్ల వద్ద, దర్గా, మసీదులలో పూజలు నిర్వహించారు. తమతో తెచ్చుకున్న అటుకులు, బెల్లం పంచదార ప్రసాదాన్ని హిందూ భక్తులు అందించగా ముస్లింలే పూజారులుగా వ్యవహరించి నైవేద్యం తీసుకొని పూజలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. హిందూ భక్తులు ఇచ్చిన ఆగర్ బత్తిలను కూడా ముస్లిం పూజారులే వెలిగించారు. కొండపై ఉన్న కందకంలో ఉన్న నీటిని చెవిలో పోసుకుంటే కర్ణ రోగాలు రావని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దర్గా చుట్టూ రాతితో గోడపై గీతలకి ఇస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు నమ్ముతారు. ఈ ఏడాది రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతుడంతో భక్తుల రాకపోకలకు దుకాణాల ఏర్పాటుకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కొండపోలమ్మ కాలనీ డిగ్రీ కాలేజీ నుండి భక్తులు రాకపోకలు సాగించారు. పీర్ల కొండకు వెళ్లే అన్ని దారులు భక్తులతో కిటకిటలాడిపోయాయి. సీఐ చిన్నమనాయుడు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.







Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546